# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
(రి.నెం.748/టి.డి)
సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

COMPLAINT NO.238

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: సిరిసిల్ల పవర్ లూమ్స్
(పాలిస్టర్ అసోసియేషన్), రాజన్న సిరిసిల్ల .

విషయం - సెస్ సిరిసిల్ల పవర్ లూమ్స్ విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ వేసినదానిని ఎత్తివేయడం గురించి,.

సమస్య – సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | మా మనవి ఏమనగా మొదటగా మాయొక్క పవర్ లూమ్స్ కు విద్యుత్ మీరు 4వ కేటగిరిలో 25 HP ల చేసినందుకు మీకు దన్యవాదములు కృతజ్ఞతలు.<br>గత 25 సంవత్సరాల నుండి మాయొక్క పవర్లూమ్ పరిశ్రమలు చిన్న కుటీర పరిశ్రములుగా ఏర్పడి మేము పవర్ లూమ్స్ నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాము. మా యొక్క వ్యాపారములలో లాభనష్టాలను మేమే భరించుకుంటున్నాము. మాయొక్క స్థితిగతులను గమనించి ఎంతో మంది పవర్లూమ్ కార్మికుల ఆత్మహత్యల తర్వాత ప్రభుత్వం మాకు పవర్లూమ్ పరిశ్రమై ఉన్నటువంటి విద్యుత్ సరఫరాను 4వ కేటగిరి లోకి మార్చి సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఇట్టి విద్యుత్ సబ్సిడీ 10 HP వరకు మాత్రమే ఇచ్చినది. కాలక్రమేణా కార్మికునికి వేతనం సరిగ్గా రాక జీవించడం కష్టమైన తరుణంలో మేము కొన్ని పవర్ లూమ్స్ పెంచుకోని కార్మికునికి హెచ్చింపు వేతనం వచ్చే విధంగా మరియు కార్మికుల జీవన విధానం మెరుగుకొరకై పవర్లూంలను పెంచుకోవడం జరిగింది. ఆ క్రమములోనే విద్యుత్ను వాడుకోవడం జరిగినది. దానికి స్థానికంగా ఉన్నటుంటి సెస్ విద్యుత్ సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించి విద్యుత్ సబ్సిడి 50% ఇవ్వడం జరిగింది.<br>అదే ప్రకారం మాయొక్క పవర్లూం వ్యాపారం నడుస్తున్న క్రమములో ప్రభుత్వం బతుకమ్మ చీరెల ఆర్డర్ ఇచ్చినది కానీ ఆర్డర్లో కొన్ని ఇబ్బందుల కారణంగా ఎస్.ఎస్.ఐ. యూనిట్స్ గా ప్రభుత్వ సలహా మేరకు మారాల్సి వచ్చింది. మేము ఎస్.ఎస్.ఐ. యూనిట్స్ 2016/2017/2018/2019/వరకు | తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు ప్రతి సంవత్సరం రిటైల్ సరఫరా ధరలను మరియు ఏ క్యాటగిరి లో ఏ విద్యుత్ వినియోగదారులు చేర్చబడవలేనో నిర్ణయించి ఆదేశాలు జారీ చేస్తారు. అట్టి ఆదేశాలను అమలు చేస్తూ విద్యుత్ వినియోగదారులుకు సర్వీసులు విడుదల చేయడం జరుగుతుంది.<br>మీ విషయం లో గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి ఆదేశాల ప్రకారం కుటీర పరిశ్రమ క్యాటగిరి IV A క్రిందికి వచ్చును మరియు ఇట్టి క్యాటగిరి యొక్క లోడు 10 HP లకు మాత్రమే పరిమితం. ఒక వేల వినియోగదారుడు కుటీర పరిశ్రమ క్యాటగిరిలో సర్వీస్ తీసుకొనినను అతని యొక్క లోడు 10 HP లు దాటినచో క్యాటగిరి-III క్రింద బిల్లులు చెల్లించవలసి ఉండును.<br>మాకు మీ యొక్క కుటీర పరిశ్రమను చిన్న తరహా పరిశ్రమగా నమోదు చేసుకున్నాము అని మీరే తెలియచేసినారు కావున మీ పరిశ్రమకు క్యాటగిరి-III టారిఫ్ ప్రకారం విద్యుత్ బిల్లులు జారీ చేయబడుతాయి.<br>చిన్న తరహా పరిశ్రమలు (SSI) విషయం లో కొందరు తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ను ఆశ్రయించినారు అట్టి విషయం లో ఉన్నత న్యాయస్థానం W.P.NO. 33733/2022 నందు SSI యూనిట్స్ కి వారి SSI నమోదు తేది నుండి బ్యాక్ బిల్లింగ్ చేయమని ఆదేశించినది. కావున ఉన్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం మీకు బ్యాకు బిల్లింగ్ చేయడం మరియు అట్టి బ్యాకు బిల్లింగ్ కి నోటను జారీ చేయడం జరిగింది. |

| | | |
|---|---|---|
| | 127 యూనిట్లుగా ఏర్పాటు చేసుకున్నాము. మేము 30-03-2023 వరకు సెస్ సంస్థ మాకు ఇచ్చిన బిల్లుల ప్రకారం విద్యుత్ బిల్లులు చెల్లించినాము. ఆ తర్వాత మాకు తెలియకుండానే మేము చెల్లించిన బిల్స్ పైన బ్యాక్ బిల్లింగ్ వేసి బిల్స్ చెల్లించాలని సెస్ విద్యుత్ అధికారులు ఇబ్బంది పెట్టుతున్నారు. ఇట్టి బిల్స్ చెల్లించే స్థోమత లేక మాయొక్క కుటీర పరిశ్రమలను మూసివేసుకోవడం జరిగింది. పరిశ్రమ మూతపడటం వలన పరిశ్రమపై ఆధారపడిన కార్మికులు అనుబంధ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డు పడి, రోజులు గడవ కొందరు ఆత్మహత్యలకు పాల్పడినారు.<br><br>మీరు నూతనంగా ప్రవేశపెట్టిన 4వ కేటగిరిలో 25 HP ల విద్యుత్ వాడుకొని పరిశ్రమను పునరుద్ధరించాలని అనుకుంటున్న సమయములో బ్యాక్ బిల్లింగ్ కట్టితేనే మీకు 25 HP వర్తిస్తున్నది అని సెస్ విద్యుత్ అధికారులు చెప్పుచున్నారు. అట్టి బిల్స్ మేము కట్టలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నాము. ఈయొక్క పెండింగ్ విద్యుత్ బిల్లు చెల్లించమంటే, పరిశ్రమ మూతపడి, మళ్లి కార్మికులు ఉపాధి కోల్పోయి, రోడ్డునపడి ఉపాధిలేక కార్మికుల ఆత్మహత్యల పర్వము మొదలు అయ్యే పరిస్థితి వచ్చే అవకాశం కలదు.<br><br>మేము 30-03-23 వరకు సెస్ మాకు ఇచ్చిన బిల్స్ ప్రకారం చెల్లించిన తర్వాత బ్యాక్ బిల్లింగ్ 3 వ కేటగిరిలో వేసి బిల్స్ ఇచ్చినారు. అప్పటివరకు మేము 4వ కేటగిరిలో క్లాత్ తయారు చేసిక్లాత్ పైన మేము మాకు సెస్ ఇచ్చిన 4 వ కేటగిరి బిల్స్ ప్రకారము రేటు క్లాత్ పైన వేసి అమ్మినాము. ప్రభుత్వానికి కూడా బతుకమ్మ చీరెలు తయారుచేసి ఇచ్చినాము, మళ్ళి మేము అమ్మిన క్లాత్ పైన రేటు వేసి తీసుకరాలేని పరిస్థితిని కూడా మీరు గమనించగలరని మనవి.<br><br>కావున దయామయులైన మీరు మా యొక్క ఈ సెస్ విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ రద్దు చేయించి మా యొక్క పవర్ లూమ్ కుటీర పరిశ్రమను ఆదుకోగలరని సవినయముగా ప్రార్థించుచున్నాము. | కొందరు SSI యూనిట్ల యజమానులు తెలంగాణ ఉన్నత న్యాయస్థానం నందు W.P.NO. 33733/2022 తీర్పు పై అప్పీలు దాఖలు చేసినారు ఇట్టి అప్పీలు 767/2023 గా నమోదు కాబడినది మరియు ఇట్టి అప్పీలు నందు 29.01.2025 తెలంగాణ ఉన్నత న్యాయస్థానం వారు తీర్పు తెలువరించినది.<br><br>ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా మీరు 25 Hp లకు లోబడి ఉన్న, ప్రస్తుతం SSI యూనిట్ రద్దు చేసుకొన్నను, మీ యొక్క క్యాటగిరిని ఇండస్ట్రియల్-III నుండి కుటీర పరిశ్రమలు IVA గా మార్చుటకు GTCS రూల్స్ లోని Appendix-I క్లాస్ 11 ప్రకారం మీరు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తం చెల్లించిన పిదపనే మీ యొక్క క్యాటగిరి మార్చబడును అని గమనించగలరు.<br><br>మీరు కోరిన విధంగా బ్యాక్ బిల్లింగ్ ను రద్దు చేయుటకు Electricity Act -2003 నందు గాని మరియు GTCS రూల్స్ నందు గాని ఎలాంటి వెసులుబాటు కల్పించబడలేదు. కావున మీ యొక్క బ్యాక్ బిల్లింగ్ ను రద్దు చేయుటకు ఏ విద్యుత్ సరఫరా సంస్థకు అవకాశం లేదు అని గమనించగలరు. |

07/3/25

పరిపాలనా సంచాలకులు
సెస్ లి॥ సిరిసిల్ల